# బలహీనులు మరియు బలవంతులు

## The Weak and the Strong

**పాఠ్యోద్దేశము:** తీర్పు దేవునికి సంబంధించినది గనుక, వివిధ ఆత్మీయ స్థాయిలు గల క్రైస్తవులతో "క్రీస్తునందు" సహవాసము నిర్వహించబడగలదు; అలాగే వివిధ సంస్కృతులు మరియు వివిధ సామర్థ్యాలు కలిగిన ప్రజలతో కూడా ఈ సహవాసము నిర్వహించబడగలదు.

**లేఖనము:** రోమా 13:8-15:7

### ఉపోద్ఘాతము

*మీరేకభావము గలవారై యేకగ్రీవముగా మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు దేవుని మహిమపరచు నిమిత్తము, క్రీస్తుయేసు చిత్త ప్రకారము ఒకరితోనొకడు మనస్సు కలిసినవారై యుండునట్లు ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించునుగాక. రోమా 15:5,6*

"ఒకే జాతి పక్షులన్నియు గుంపుగా చేరినట్లు" అనే పాత సామెత లోకంలో జ్ఞానముతో కూడిన మాటగా కన్పిస్తుంది. అయితే మన ప్రభువు రాజ్యములో సహవాసపు పరిస్థితి ఇది కాదు. దేవుని రాజ్యము నీతియు, సమాధానమును మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నది (రోమా 14:17). ఈ సమాధానము గ్రీసు దేశస్థుల చేతను, యూదులచేతను, సున్నతి పొందినవారిచేతను, సున్నతి పొందనివారిచేతను, అనాగరికుల చేతను, నాగరికుల చేతను, బానిసల చేతను మరియు స్వేచ్ఛకలిగిన వారిచేతను ఆనందించబడుతుంది (కొలొస్స. 3:11). బానిసయని గాని స్వేచ్ఛగలవారని లేదు. సహవాసపు పరిస్థితులలో పురుషుడని స్త్రీయని లేదు (గలతీ. 3:28).

"క్రీస్తునందు" అనే రాజ్యము వివిధస్థాయిలు గల ప్రజలతో పరిపూర్ణమైన సంతోషములోను మరియు సమాధానములోను క్రైస్తవులు జీవించడం నేర్చుకొను వాతావరణమైయున్నది. మరొక మాటలో, దేవుని రాజ్యంలో "వివిధ రకాల పక్షులు గుంపుగా చేరడానికి" అవకాశమున్నది. దేవుని ప్రణాళిక ప్రకారము "శరీరములో ఏ వివాదము"నకు తావులేదు (1 కొరింథీ. 12:25). దేవుని రాజ్యము "దీనుడైన సహోదరుడు తనకు కలిగిన ఉన్నత దశయందు అతిశయింపవలెను, ధనవంతుడైన సహోదరుడు తనకు కలిగిన దీనదశయందు అతిశయింపవలెను" అనే దానికి స్థలమున్న రాజ్యము (యాకోబు 1:9,10).

బలహీనులు మరియు బలవంతులు కలిసి సహవాసాన్ని ఆనందించాలని దేవుడు కోరుతున్న సంఘమే క్రీస్తు సంఘము. మనము లోకములోనుండి క్రీస్తు రాజ్యములోనికి పిలువబడ్డాము, నమ్మకస్తులైన క్రైస్తవుల కొరకైన భవిష్యత్తు ప్రణాళిక ఏమిటంటే దేవునిరాజ్యాన్ని నిత్యత్వముగా స్వతంత్రించుకోవడమే. తమ పిలుపుకు తగ్గట్లు నిజముగా జీవించు ప్రతి ఒక్కరూ తమ పిలుపుపట్ల సత్యవంతులైన ఇతరులందరితో నిత్యత్వము నందు జీవిస్తారు. క్రైస్తవులు నాశనము కాని విత్తనము నుండి జన్మించారు. ఇప్పుడున్న క్రీస్తు రాజ్యపు తోటి పౌరులందరితో కలిసి జీవించడం నేర్చుకొనుటకు అపొస్తలుడైన పౌలు ఇచ్చే సలహా యొక్క ప్రాముఖ్యతను మనం చూడగలము. పేతురు వేదాంతమును ప్రస్తావించాడు:

*మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయబీజము నుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదరప్రేమ కలుగునట్లు, మీరు సత్యమునకు విధేయులవుట చేత మీ మనస్సులను పవిత్రపరచు కొనినవారైయుండి, యొకనినొకడు హృదయపూర్వకముగాను మిక్కటముగాను ప్రేమించుడి. 1 పేతురు 1:22, 23*

కొన్ని సార్లు క్రైస్తవులు తమ సభ్యత్వాన్ని ఊరకనే ఒక సంఘము నుండి మరొక సంఘానికి మార్చేస్తారు ఎందుకంటే వారు ఈ సంఘ కుటుంబాన్ని లేదా ఆ సంఘ కుటుంబాన్ని ఇష్టపడలేదు. వారు వారిని ప్రేమించుట నేర్చుకొనుటకు ఇష్టపడలేదు, వారు వారిని వదిలివేసారు. నిత్య రాజ్యానికి సంబంధించి ఇది ఆత్మీయ గ్రుడ్డితనాన్ని కనుపరచడమే. కాలములో "క్రీస్తునందు" దేవుడు ఏర్పరరచిన పరిస్థితి అనేది దేవుని నిత్య కుటుంబపు ఇతర సభ్యులతో కలిసి ఉండుట నేర్చుకొనుటకు క్రైస్తవులను అనుమతించేదని మనం నిర్ధారించగలము.

పిల్లల మానసిక తత్వము యొక్క దృక్పథాలలో బాగా ప్రాథమికమైన ఒక దృక్పథము ఏమిటంటే ఇతరులతో సహవాసము చేసి ప్రేమించుట నేర్చుకొనుటకు పిల్లల్ని అనుమతించాలి. "క్రీస్తునందు"న్న దేవుని కార్యక్రమము ఒక ప్రణాళికకు రూపాన్ని ఇచ్చి గత శిక్షణలో ఉన్న వైఫల్యాలను సరిదిద్దడమైయున్నది. క్రీస్తుశరీర మందలి కార్యాలు అనేవి ఇతర పూర్వపరాలను కలిగిన వారితో సహవసించుటకు నేర్చుకొనని మనలో ఉన్నవారికి చికిత్సగా ఉంటాయి. మనం గనుక వారితో పరలోకంలో నిత్యత్వాన్ని గడపాలనుకుంటే ఇప్పుడు ఈ అవకాశము యొక్క ప్రయోజనాన్ని మనం పొందాలి.

మానవాళి చేత వృద్ధిచెందిన వ్యవస్థలు "గుంపులు" అనే వాటిని చేసిన వరుసలను తొలగించలేవు. వాస్తవానికి, చాలా వ్యవస్థలు వివిధ స్థాయిల్లో సహవాసాన్ని కలిగి యుండటానికి ప్రణాళిక వేస్తాయి. ఇది దేవుని రాజ్యంలోవలె కాదు.

### పాఠము

*ఒకని నొకడు ప్రేమించుట విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చియుండ వద్దు. పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు. రోమా 13:8.*

*మరియు మీరు కాలము నెరిగి, నిద్రమేలుకొను వేళయైనదని తెలిసికొని, ఆలాగు చేయుడి. మనము విశ్వాసులమైనప్పటి కంటె ఇప్పుడు, రక్షణ మనకు మరి సమీపముగా ఉన్నది. రాత్రి చాల గడచి పగలు సమీపముగా ఉన్నది గనుక మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించుకొందము. రోమా 13:11,12.*

*కాగా బలవంతులమైన మనము, మనలను మనమేసంతోషపరచుకొనక, బలహీనుల దౌర్భల్యములను ధరించుటకు బద్ధులమై యున్నాము. రోమా 15:1*

*కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి. రోమా 15:7*

దేవుడు తన సృష్టియైన మానవాళి నుండి కోరే ఫలము ఏమిటంటే పరలోకంలో ఆయన కొరకైన కుటుంబము (హెబ్రీ. 2:10-13). దేవుడు సంఘము నుండి కోరే ఫలము ఏమిటంటే తన నిత్య కుటుంబంలో పనిచేయడానికి సిద్ధపడిన క్రైస్తవులను కోరుతున్నాడు. క్రైస్తవులు అంధకార క్రియలను విడిచి పెట్టి తేజస్సంబంధమైన యుద్ధోప కరణాలను ధరించే నూతన సాంఘిక ప్రక్రియలో ఉన్నారు. ప్రజల "అంధకార క్రియలు" అనేవి లోక సంస్కృతిలోనికి కలిసిపోయినందుకు ప్రతిఫలంగా వచ్చినవి. "తేజస్సంబంధ మైన యుద్ధోపకరణాలను" ధరించడానికి అవసరమైన ప్రక్రియ ఏమిటంటే ఒక ఆరోగ్యకరమైన సంఘములో నూతన సాంఘిక కార్యక్రమము జరగడమే.

ప్రభువు సంఘములో, "మనలో ఎవడును తన కోసమే బ్రదుకడు, ఎవడును తన కోసమే చనిపోడు" (రోమా 14:7). మనము ప్రభువు వారము గనుక మనం ప్రభువు కోసం జీవిస్తాం మరియు ప్రభువు కోసం చనిపోతాము. మృతులకును మరియు సజీవులకును ఆయన ప్రభువైయుండునట్లు చనిపోయి జీవించుటకు దేవుడు యేసును పంపాడు. రోమాలో నున్న సంఘానికి పౌలు ఇచ్చిన సంఘ ఆత్మీయ దృక్పథము ఇదే. క్రైస్తవులు సంఘ సభ్యులను దేవుని నిత్యరాజ్యపౌరులుగా తప్పక చూడాలి. ఇది "భోజనమును పానమును" అనే రాజ్యము కాదు. కాని ఇది "నీతియు సమాధానమును మరియు పరిశుద్ధాత్మయందలి సహవాసమునైయున్న" రాజ్యమై యున్నది (రోమా 14:17). ఒక క్రైస్తవుడు మరొక క్రైస్తవుడ్ని బలపరిచే స్థలమిది. ఇది దేవుని పని తప్ప మరొకటి కాదు (రోమా 14:19,20).

దేవుని సృష్టి నుండి ఆయన ఫలం యొక్క పరిమాణము మరియు నాణ్యత అనేవి విశ్వాసుల స్థానిక సంఘము యొక్క విజయము నందు లోతుగా ఉన్నవి. సభ్యులందరి మధ్యలో నీతిని, సమాధానమును మరియు ఆనందమును వారెలా నిర్వర్తిస్తారో అనే దానిని దృఢపరచడమే వారి విజయము. ఇది ఊరకనే "నమ్మకస్థులైన కొద్దిమంది" అనే దానిని సూచించదు. వారు బలహీనులైనా బలవంతులైనా సరే క్రీస్తు శరీరమందలి సభ్యులదరికి ఈ షరతులు వర్తిస్తాయి. రోమా 14:7-13 చూడుము.

మన వాక్యభాగంలో పౌలు తెలియజేస్తున్న సందర్భము ఈ గొప్ప పత్రికలో ఇతర అంశాలకు సంబంధించి అల్పమైనదిగా కనబడవచ్చు, దేవుని రాజ్యంలో పిల్లల్ని కలిగియుండుటకు ఆయన కార్యక్రమము యొక్క విజయము సంఘ సహవాసముపై ఆధారపడియుంటుందనేది పరిహాసమైనది.

క్రీస్తు శరీరమునందు ఆరోగ్యకరమైన సహవాసాన్ని వృద్ధిపరచుకొనుటకు అలవాటుపరంగా ఇబ్బందికలిగియుండే రెండు రకాల ప్రజలున్నారు. వారే బలవంతులు మరియు బలహీనులు. బలవంతులకు తీర్పు తీర్చడానికి బలహీనులు అవకాశాన్ని కలిగియుంటారు. బలవంతులు బలహీనులను ద్వేషిస్తారు. మన వాక్య భాగములో బలహీనులంటే విశ్వాసమునందు బలహీనులు. దేవుని ప్రజలకు ఇవ్వబడే కొన్ని స్వేచ్ఛలను గూర్చి వారు తెలియనివారుగానున్నారు. అయిననూ, వారు సరియైనదాని కోసం తీవ్రత కలవారైయున్నారు. వారేమి చేసిననూ ప్రభువు కోసం చేస్తారు. వారు చేసేది తప్పే కాని వారు చేసేది ఖచ్చితంగా చేస్తున్నారు (6వ.) వారు తమ విశ్వాసమునకు విధేయులైయున్నారు (రోమా 14:23; 16:26). దేవుడు వారిని పాపులుగా చూడలేదు.

దేవుని వాక్యప్రకారం న్యాయబద్ధంగా నడచుకొను వారినుండి ఈ క్రైస్తవులు విభిన్నమైనవారు. న్యాయబద్ధులు (legalists) స్వనీతి అనే సమస్యతో బాధపడతారు. స్వనీతిపరులైన ప్రజలు కొన్ని నిర్దిష్టమైన "చేయు" మరియు "చేయకూడదు" అనే వంటి వాటిపై నిర్ణయించుకొన్నవారు. వీరు "క్రీస్తునందు"న్న తమ సహోదరులు మరియు సహోదరీలు నియమాలకు కట్టుబడియుండనప్పుడు న్యాయాధిపతి యొక్క పరిస్థితిని ముందుగానే ఊహించి సహోదర సహోదరీలను ఖండిస్తారు. వారు నీచంగా తీర్పుతీర్చక పోవచ్చు, లేదా తమ్మును తాము న్యాయాధిపతులని కూడా అనుకొనరు, కాని ఇది వారి నీతికి ఆధారము గనుక, వారు తప్పకుండా తీర్పులు చెప్పాలని భావిస్తారు. ఇశ్రాయేలీలయులు తమ స్వంత పతనానికి కారణమైనది ఈ సమస్యేనని మనం జ్ఞాపకం చేసుకోవాలి. వారు దేవుని నీతిని విశ్వాసము చేత స్వీకరించలేదు; కాబట్టి, వారు తమ స్వంత నీతిని స్థాపించబూనుకొన్నారు (రోమా 10:4). ఈ రకమైన వైఖరి సహవాసములను నాశనము చేస్తుంది. ఇది భౌతిక ఇశ్రాయేలీయులను భూమి మీద బహు ద్వేషించబడిన ప్రజలుగా చేసింది, మరియు తీర్పు తీర్చిన వారి నుండి అత్యంత క్రూరమైన రీతిని వారి మీదకు తీసుకువచ్చింది.

సంఘ సహవాసములో కొన్ని లోతైన విషయాలు ఉన్నాయని గ్రహించునట్లు సహాయపడుట చేత బలహీనులైనవారు విశ్వాసములో నడుచుటకు పౌలు వ్రాసెను. సంఘసహవాసము నిమిత్తము మరియు విరోధము కలిగిన క్రైస్తవుల నిమిత్తము ఆరోగ్యకరమైన పరిష్కారమును చేరుటకు అతనికి బలవంతుల సహాయము అవసరమై యున్నది. బలహీనులైన సభ్యులు గనుక సరియైన సహాయాన్ని పొందకపోతే, వారు న్యాయబద్ధుల (legalists) స్థానములలో చేరే ప్రమాదమునందు ఉండియుండవచ్చు.

ఇప్పుడు మన వాక్య భాగములో ఉన్న బలవంతులైన సహోదరులను పరిగణిద్దాం. వారు సాధకము చేసిన విషయాలయందు స్వేచ్ఛను ఆనందించారు, ఎందుకంటే పాపము ధర్మ విరోధమైనదని వారు అర్థం చేసుకున్నారు. నీతియందు, సమాధానము నందు మరియు

ఆనందమునందు ఫలితమిచ్చే జీవ నియమమును వారు పరిగణిస్తున్నారు. అయినప్పటికిని, తమకు తాముగా వారు పరిపూర్ణులు కారు. మన వాక్య భాగమందలి సందర్భములో వారు ఓర్పు యొక్క కొరతతో బాధపడు తున్నట్లు కన్పిస్తుంది.

బలవంతులైన సభ్యులు బలహీనుల యెడల ఓర్పులేనివారుగా ఉంటూ వారిని ద్వేషముతో తక్కువ చూపు చూస్తున్నారు. ఇది ఖచ్చితంగా సమాధానకరమైన సహవాసమును పాడుచేస్తుంది. ద్వేష వైఖరులకు బలియైనవారు తమ్మును ద్వేషంలో పట్టుకొన్న వారికి వ్యతిరేకంగా చాలా తక్కువ ప్రతివాదమును కలిగియుంటారు. ప్రేమను వృద్ధిపరచుకొని బలహీనులైన సహోదరులు మరియు సహోదరీలు తమ పట్ల ద్వేషంతో తక్కువగా చూచేవారిపట్ల ప్రతివాదము చేయలేని వారుగా ఉంటారు. వారు న్యాయబద్ధమైన యుక్తులను ఉపయోగించి తమ్మును తాము కాపాడుకోటానికి ప్రయత్నించవచ్చు. వారు తమ్మును తాము న్యాయాధిపతులుగా ఏర్పాటు చేసు కుంటారని పౌలు నమ్మాడు. దేవుడే న్యాయాధిపతి మరియు ప్రతి వ్యక్తి వ్యక్తిగతంగా ఆయనచేత తీర్పు నొందుతాడని ఇరువర్గాలు గ్రహించాలని అతడు కోరాడు (రోమా 14:10).

బలవంతుడైన సహోదరుడు సంఘ సహవాసమును నిర్వర్తించుటలో గొప్ప బాధ్యతను కలిగియున్నాడు (రోమా 15:1). కొన్ని విషయాలను వదిలివేయాల్సిన అవసరమున్నప్పటికినీ తమ స్వేచ్ఛతో బలహీనులైన సహోదరులను వారు నాశనము చేయకూడదు. సహవాసము కొరకైన విన్నపము ఉండాల్సిన బలమైన సాధ్యమగు ఆవరణము ఏమిటంటే మన సహోదరుడు మనకు సేవకుడు కాదు, కాని ప్రభువు సేవకుడు

*తాను మృతులకును సజీవులకును ప్రభువైయుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రదికెను.* *రోమా 14:9*

సంగతులను చేసి వాటిని సరియైనవిగా ఉంచుటకు మానవాళిలోనే బలమైన అవకాశమున్నది. మోషే ఒక ఐగుప్తీయుడ్ని చంపాడు, ఎందుకంటే ఇశ్రాయేలీయులకు చేయబడే తప్పును సరిచేయాల్సింది తానేనని ప్రతి ఒక్కరూ గ్రహించాలని అతడు అనుకున్నాడు (నిర్గమ. 2:12).

యేసు ఈ లోకానికి తీర్పు తీర్చడానికి రాలేదు, కాని లోకాన్ని రక్షించడానికి వచ్చాడు. తీర్పు కోసం సమయము సరిపోతుంది. నీతిలో శిక్షణను పొందటానికి సమయమిదే. సంఘంలో ప్రతి సభ్యుడు దేవుని యొక్క తీర్పు సింహాసనము యెదుట వ్యక్తిగతంగా నిలబడతాడు. మన సహోదరుల ప్రతి తప్పును సరిచేయాల్సిన బాధ్యతను మనం కలిగియుండలేదు. యేసు యొక్క ఇతర సేవకులతో సహవాసమును నిర్వర్తించటానికి బాధ్యతను కలిగియున్నాము.

*కాగా మనమిక మీదట ఒకనినొకడు తీర్పు తీర్చకుందము. ఇదియుగాక, సహోదరునికి అడ్డమైనను ఆటంకమైనను కలుగజేయకుందుమని మీరు నిశ్చయించుకొనుడి.* *రోమా 14:13.*

మన సహోదరుని మార్గములో అవరోధాన్ని గాని ఆటంకాన్ని గాని మనం ఎలా కలుగ జేయకుండా ఉంటాము? మన సహోదరులకు తీర్పు తీర్చడం అలవాటైన మనలో ఉన్నవారు దానిని ఆపివేయాలి. వారు అనుమతించే సంగతులలో అతడు లేక ఆమె తప్పు చేస్తున్నారనే మన భావనకు బదులు వారు క్రీస్తుకు సంబంధించినవారనే వాస్తవాన్ని మనం ఎప్పుడైతే స్వీకరిస్తామో, అప్పుడు మనం తీర్పు తీర్చడం ఆపివేయ గలుతాము. క్రీస్తు వారిని నిలబడునట్లు చేయగలడు (రోమా 14:4).

మనం బలమైన సహోదరులమని మనల్ని మనం పరిగణించుకున్నట్లయితే, అప్పుడు మన సహోదరుడు బలహీనతలను కలిగియుండియు దేవుడ్ని సంతోషపెట్ట గలడనే వాస్తవాన్ని మనం స్వీకరించడానికి ఇష్టపడతాము. మనం అతడ్ని సహవాసములోకి స్వీకరిస్తాము. అంతే కాని అతని అభిప్రాయముపై తీర్పు చెప్పే ఉద్దేశముతో కాదు (రోమా 14:1). మనం అతడ్ని శిక్షణలో దేవుని యొక్క మరొక సమర్థవంతమన కుమారునిగా స్వీకరిస్తాము. మనం ఎవరితోనైతే నిత్యత్వపు సహవాసాన్ని కలిగియుండటానికి ఆశిస్తున్నామో ఆ వ్యక్తి అతడే. మనం అతడ్ని మిక్కటంగా ప్రేమించడానికి నేర్చుకోవాలని ఇష్టపడతాము. మనం అతడ్ని ప్రభువు సేవకునిగా అంగీకరిస్తాము కాని మనకు సేవకునిగా కాదు. మన సహోదరుడు తొట్రిల్లడానికి కారణమయ్యేది ఏదియు మనం చేయము, ఒక వేళ భౌతిక ఆశీర్వాదము మనం కోల్పోవడానికి కారణమయిననూ సరే (రోమా 14:21).

మనం కేవలం వారి బలహీనతలను మాత్రమే స్వీకరించము, కాని మనం వారి బలహీనతలను సహితం భరిస్తాము. తమలోనే మనకు సరియైనవని తెలిసిన వాటిని చేయమని వారితో మాట్లాడుట చేత వారి విశ్వాసము భంగపడునట్లు మనం కారణముగా ఉండము; అయిననూ, వారు నమ్మే విషయాలు అక్రమమైనవి. విశ్వాసములో నుండి కాక మరేదైనా ఉద్దేశము నుండి చేయబడే ఏ కార్యమైనా దేవుని ఆశీర్వాదాన్ని కలిగియుండలేదని మనం జాగ్రత్తపడాలి. నీతి యొక్క విశ్వాస సాధనానికి బయట మనము పర్యవేక్షించడము ప్రారంభించినప్పుడు, మనం సమస్యలో ఉంటాము.

*అనుమానించువాడు తినిన యెడల విశ్వాసము లేకుండ తినును, గనుక దోషి యని తీర్పు నొందును. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము.* *రోమా 14:23.*

బలహీనులు బలవంతులకు తీర్పుతీర్చని సంఘములో మరియు బలవంతులు బలహీనులను ద్వేషంతో చూడని సంఘములో ఉండే ప్రయోజనాలను సంక్షిప్త పరచుదాము. మొట్ట మొదటిగా, ఒకే ఒక్క ఏకైక సహవాసము నిర్వర్తించబడుతుంది. సాధారణంగా క్రమములేని వారైన వర్గాల వారి మధ్య సమాధానముంటుంది. ఒక కార్యక్రమము ఇలా పనిచేయడం అనేది

లోకము చూడాల్సిన అవసరత ఉంది. బలవంతులు బలంగా అభివృద్ధి చెందడానికి ఒక అవకాశాన్ని కలిగియుంటారు ఎందుకంటే వారు ఆత్మీయ బలమును మరియు ప్రేమను సరిగా సాధకము చేసారు. బలహీనులు దేవుని ఆత్మీయ నియమాల ప్రదర్శనను కార్యరూపంలో కలిగియుంటారు. వారు ప్రేమ, "అగాపే"ను పొందుకొనేవారు. అదే విధమైన ప్రేమ గుణముతో వారు ప్రతిస్పందించునట్లు ఇది వారికి సహాయము చేస్తుంది.

దేవుని ఆత్మీయ పని భౌతిక స్వార్థం నిమిత్తము పాడు చేయబడదు (రోమా 14:20). వివిధ తరగతుల ప్రజలు దేవుడ్ని స్తుతించడానికి ఒకే స్వరముతో కలిసి ఉండగలుగుతారు. మరొకసారి, మన మనస్సును "మంచిదిగాను, అనుకూలమైనది గాను మరియు సంపూర్ణమైనదిగాను" నూతన పరచుకొనుటకు ఇష్టపడే క్రైస్తవుల చేత దేవుని చిత్తము ఋజువు చేయబడగలదు (రోమా 12:2). క్రైస్తవులైన మనము మన శరీరాలను సజీవయాగముగాను మరియు పరిశుద్ధయాగముగాను సమర్పించు కొను ప్రతిసారీ ఇది జరుగుతుంది.

ఈ పాఠములోని సూత్రాలు క్రైస్తవులు కాని మన తోటి వారి పట్ల కూడా మనం ఆచరించాల్సి యున్నవి. అవి సువార్తీకరణ యొక్క పనిముట్లు వలె వాడబడాలి.

*తన పొరుగువానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతివాడును మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను.* *రోమా 15:2.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. సంఘంలో "వర్గీకరణ"ను తొలగించుట క్రైస్తవులకు ప్రాముఖ్యమైనది ఎందుకు?
2. సంఘ సహవాసముతో క్రైస్తవుని నిత్యత్వపు దృష్టి ఏమి చేయాలి?
3. "క్రీస్తునందు"న్న దేవుని కార్యక్రమము గత శిక్షణలో నున్న వైఫల్యాల కోసం ఏమి చేస్తుంది?
4. బలహీనులు మరియు బలవంతులు సహవాసముతో ఎందుకని సమస్యలు కలిగియుంటారు?
5. బలహీనుడైన సభ్యుడు బలవంతుడికి ఎందుకు తీర్పు తీరుస్తాడు?
6. బలమైన క్రైస్తవులు తాము చేసే మతపర విషయాలలో తక్కువ నాయ్య వంతులుగా ఎందుకుంటారు?
7. సంఘసభ్యుల మధ్య తీర్పు తీర్చడాన్ని తొలగించుటకు పాలు చేసే బలమైన విన్నపము ఏమిటి?
8. మన సహోదరుని మార్గములో మనం ఆటంకాన్ని లేదా అవరోధాన్ని ఎలా కలిగించకుండా ఉంటాము?
9. అది ఒకవేళ తప్పుకాక పోయినా, అతడు లేక ఆమె తప్పు అనుకొంటున్న వాటిని గూర్చి బలహీనుడైన సహోదరునితో మనం మాట్లాడకుండా ఉండటానికి ఎందుకు జాగ్రత్తపడాలి?
10. ఈ పాఠంలో బోధించబడిన సూత్రాలు ఇక ముందు సువార్తీకరణకు ఎలా కారణమవుతాయి?